కలెక్టర్ ఎం.గౌతమి

ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్

కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు

◆ 11 అసెంబ్లీ స్థానాల్లో ప్రకటన

◆ మూడు ఎమ్మెల్యే, రెండు పార్లమెంట్ పెండింగ్

తాడిపత్రి

గుజ్జల నాగిరెడ్డి

గుంతకల్లు

కె.ప్రభాకర్

రాయదుర్గం

ఎంబి.చిన్నప్పయ్య

ఉరవకొండ

వై.మధుసూదన్‌రెడ్డి

శింగనమల

సాకే శైలజానాథ్

రాప్తాడు

శంకరయ్య

హిందూపురం

వి.నాగరాజు

మడకశిర

కె.సుధాకర్

కదిరి

కెఎస్.షానవాజ్

పెనుకొండ

పి.నరసింహప్ప

పుట్టపర్తి

మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలకుగానూ 11 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. అనంతపురం, కళ్యాణదుర్గం, ధర్మవరం నియోజకవర్గాలు మినహా మిగిలిన వాటిన్నింటికీ ఒకేసారి అభ్యర్థులను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పేర్లను మంగళవారం నాడు ప్రకటించారు. అనంతపురం, హిందూపురం రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ప్రకటించిన వరకు అభ్యర్థులు ఏ మేరకు వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపగలుగుతారన్న చర్చ రాజకీయవర్గాల్లో నడుస్తోంది. వీరి ప్రభావం ఏ ప్రధాన పార్టీ గెలుపోటములపై పడనుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది.

కాంగ్రెస్ ప్రభావం ఎవరిపై పడనుందో ?

రాష్ట్ర విభజన వరకు కూడా కాంగ్రెస్ జిల్లాలో బలమైన పార్టీగా ఉండేది. విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పూర్తిగా దెబ్బతింది. 2014, 2019 ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేదు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోదగిన ఓట్లు రాలేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు, వామపక్షాలు కలసి పోటీ చేస్తున్నాయి. ఇండియా వేదికగా కేంద్రంలోని బిజెపి, దానికి మద్దతుగా రాష్ట్రంలో నిలుస్తున్న టిడిపి, వైసిపికిలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాలు కలసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విధానపరంగా ప్రభావితం చూపే అకాశం ఉండనుంది. వెనుకబడిన అనంతపురం జిల్లాకు కేంద్రంలోని బిజెపి నిర్లక్ష్యం చేస్తున్నా రాష్ట్రంలో అధికారంలోనున్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి గట్టిగా ప్రశ్నించలేని పరిస్థితుల్లో ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీ కింద మూడు సంవత్సరాలు మాత్రమే ఏడాదికి రూ.50 కోట్లు నిధులిచ్చి చేతులెత్తేసింది. అదే విధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం పనులు ఇప్పటికీ నత్తనడకనే సాగుతున్నాయి. బెల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ప్రహరీకే పరిమితమయ్యింది. ఇలా బిజెపి అనేక విధాలుగా రాష్ట్రానికి అన్యాయం చేసినా ప్రశ్నించలేని స్థితిలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలున్న నేప ధ్యంలో ఇండియా వేదికలో పార్టీలు కలసి రాష్ట్రంలో పోటీ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం విధాన ాలను ఎండ గడుతూ ప్రజల్లో మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తు న్నాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి కాంగ్రెస్ వేదిక ప్రభావం చూపు తుందని రాజ కీయ విశ్లేషకులు భావిస్తు న్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి ఎంబి.చిన్నప్పయ్య, ఉరవకొండకు వై.మధుసూదన్‌రెడ్డి, గుంతకల్లు నియోజకవర్గానికి కావలి ప్రభాకర్, తాడిపత్రి నియోజక వర్గానికి గుజ్జల నాగిరెడ్డి, శింగనమలకు డాక్టర్ సాకే శైలజనాథ్, రాప్తాడుకు ఆది ఆంధ్ర శంకరయ్య, మడకశిరకు కరికెర సుధాకర్, హిందూపురం నియోజకవర్గానికి వి.నాగరాజు, పెనుకొండకు పి.నరసింహప్ప, పుట్టపర్తికి మధుసూదన్‌రెడ్డి, కదిరికి కెఎస్.షాన్వాజ్‌ల పేర్లను ప్రకటించింది.

ఎస్పీ, కలెక్టర్‌పై వేటు..!

◆ ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు

◆ ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం ఆదేశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎన్నికల సంఘం అనంతపురం జిల్లా ఇద్దరు ఉన్నతాధికారులపై బదిలీ వేటు వేసింది. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ అన్బురాజన్‌లను బాధ్యతల నుంచి తప్పిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈ ఎన్నికల్లో వారికి ఎక్కడా ఎన్నికల బాధ్యతలు అప్పగించవద్దని కూడా సూచించినట్టు తెలుస్తోంది. వాస్తవానికి ఆ ఇద్దరు అధికారులు జిల్లాకు వచ్చి సరిగ్గా ఏడాది కూడా పూర్తవలేదు. వీరు అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు విపక్షాల నుంచి వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా ఓటర్ల జాబితాలో అనంతపురం జిల్లాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయన్న ఆరోపణలొచ్చాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘమే నేరుగా జిల్లాకు వచ్చి క్షేత్ర స్థాయి పరిశీలన సైతం చేపట్టి దిగువ స్థాయి అధికారులపైనా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత జరిగిన ఓటర్ల జాబితా పరిశీలనలోనూ లోపాలున్నట్టు కొంత మంది నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. వీటిన్నంటినీ పరిశీలించిన ఎన్నికల సంఘం కలెక్టర్, ఎస్పీ బదిలీకి చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి బాధ్యతలు చేపట్టి ఈనెల 11వ తేదీకి సరిగ్గా సంవత్సరం పూర్తవుతుంది. అంటే ఇప్పటికి ఇంకా ఏడాది కూడా పర్తవలేదు. ఎన్నికలు అయిపోయే వరకు ఆమె కొనసాగుతుందని అందరూ భావించారు. కాని ఎన్నికల సంఘం అనూహ్యంగా ఆమెపై బదిలీ వేటు వేసింది. ఇక జిల్లా ఎస్పీ అన్బురాజన్ బాధ్యతలు చేపట్టి సరిగ్గా ఆరుమాసాలు కూడా పూర్తవలేదు. గతేడాది సెప్టెంబర్ 17వ తేదీన ఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇంతలోనే ఆయనపైనా బదిలీ వేటు పడటం గమనార్హం. ఆయన కడపలో చాలా కాలం పనిచేసిన సమయంలో అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐపై కేసు నమోదు చేసే విషయంలో ఈయన కీలకంగా వ్యవహరించారన్న ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల సంఘం ఈయనపై వేటు వేసి ఉండవచ్చునన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బదిలీ వేటు పడిన ఇద్దరు అధికారుల స్థానంలో కొత్త వారిని ఎవరిని నియమిస్తారన్నది ఇంకా తేలలేదు. వీరిని మాత్రం వెంటనే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

వడదెబ్బపై అప్రమత్తత అవసరం

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎండ ఎక్కువ కావడంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు దీనిపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎం.గౌతమి సూచించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వడగాలులు (హీట్ వేవ్)పై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఉదయం జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వడగాలుల సందర్భంగా తీసుకోవాల్సిన యాక్షన్ ప్రణాళికను సిద్ధం చేసి, ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రత్యేకంగా చికిత్సల కోసం అన్ని వసతులను సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని చోట్లా వేసవి సీజన్ ముగిసే వరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటికి సంబంధించి జిల్లాలో ఎక్కడా సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు అవసరమైన చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, మున్సిపల్ ఆర్డీ పీవీఎస్ఎన్.మూర్తి, డిపిఒ ప్రభాకర్ రావు, ఎస్‌డిసి ఆనంద్, డీఎంహెచ్‌వో డా॥ఈబి.దేవి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా కేతన్‌గార్గ్

అనంతపురం : కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్‌గా కేతన్‌గార్గ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం.గౌతమి బదిలీ కాగా జెసికి బాధ్యతలు అప్పగించారు. దీంతో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు కేతన్‌గార్గ్‌కు అభినందనలు తెలిపారు.

12 మంది వాలంటీర్లు రాజీనామా

బెలుగుప్ప : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో 12 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి జగదీష్‌కు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రజల మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్న తమపై టిడిపి నాయకులు చంద్రబాబు కక్ష సాధింపునకు దిగారన్నారు అందుకోసమే వాలంటీర్ల పోస్టులకు రాజీనామా చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో ఎ.మారుతి, సి.శివకుమార్, పి.జయరాములు, పి.హనుమంతురాయుడు, పి.అమ్రేష్, పి.శివ, పి.మహాలక్ష్మి, సోనియా, మారెప్ప, నాగరాజు, కె.మారుతి, డి.మౌనిక ఉన్నారు.

'ఉమా'ను కలిసిన బెలుగుప్ప వైసిపి నాయకులు

బెలుగుప్ప : ఇటీవల వైసిపిలో చేరిన ఉమామహేశ్వరనాయుడును మండల వైసిపి నాయకులు పెద్దన్న, మచ్చన్న, రామాంజనేయులు, తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైసిపిలో చేరినందుకు హర్షిస్తూ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన నిలువురాయి జనార్ధన్

నార్పల : మండల పరిధిలోని నిలవురాయి గ్రామనికి చెందిన టిడిపి నాయకులు జె.జనార్ధన్ కుటుంబం మంగళవారం టిడిపిలో చేరింది. ఈ సందర్భంగా వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమానికి ఆకర్షితులై వైసిపిలో చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, నిట్టూరు రఘునాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మొరుసు రమణారెడ్డి, మొరుసు సంజీవరెడ్డి, గూడపరెడ్డి భాస్కర్‌రెడ్డి, దిద్దికుంట కేశవరెడ్డి, ఎంపిటిసి కాటమయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మార్పు ప్రచారం అవాస్తవం



అనంతపురం : తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం అవాస్తవమని రుద్రంపేట ఉప సర్పంచి నరేంద్రరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మిత్రుడు కావడంతో తన ఇంటికి వచ్చాడన్నారు. దీంతో ఆయనకు శుభాకాంక్షలు చెప్పానన్నారు. అంతేతప్ప టిడిపిలో చేరలేదన్నారు. అవాస్తవ ప్రచారాన్ని నమ్మొదన్నారు.

నగదు పట్టివేత

పెద్దపప్పూరు మండలం మిడుతూరు వద్ద కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

పెద్దవడుగూరు : మండలంలోని మిడుతూరు గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల నిబంధనలకు మించి నగదు తరలిస్తుండటంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఎన్నికల విధుల్లో భాగంగా మంగళవారం మిడితూరు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వెంకట నాయుడు అనే వ్యక్తి తరలిస్తున్న రూ.6.15లక్షలను గుర్తించినట్లు తెలిపారు. అయితే నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలూ చూపకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

రాయదుర్గం : పట్టణంలోని కణేకల్ రోడ్డు, అరబిక్ కళాశాల ఎదురుగా ఎఫ్ఎస్‌టీ బృందం, బిఎస్ఎఫ్ సిబ్బంది సోమవారం రాత్రి నగదు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఎఫ్ఎస్‌టి బృందం, బిఎస్ఎఫ్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా దబ్బిడి ఉమేష్ అనే వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.2,70,000 నగదును కణేకల్ క్రాస్ నుంచి మోటార్ సైకిల్‌లో తరలిస్తుండగా పట్టుకుని అప్పగించినట్లు రాయదుర్గం పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పెద్దవడుగూరు మండలంలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలోని కాశేపల్లి గ్రామ సమీపంలో జరుతున్న ఉపాధి హామీ పనులను జాయింట్ కమిషనర్ శివప్రసాద్, పీడీ వేణు గోపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సకాలంలో కూలి డబ్బులు అందుతున్నాయా.. లేదా.. రోజుకు ఎంత కూలి పడుతోంది.. తదితర వివరాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు కూలీలు స్పందిస్తూ కొలతల ప్రకారం కూలి పడుతోందని వివరించారు. ఒక్కొక్క జాబ్‌కార్డుకు వందరోజుల పని చేసి రూ.30వేల వరకూ కుటుంబానికి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ పుల్లారెడ్డి, ఇసి విజయ్, టెక్నికల్ అసిస్టెంట్ చాంద్రా, ఎఫ్ఎస్.రమేష్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండలంలోని జంగంరెడ్డిపల్లి, రంగంపేట గ్రామాల్లో మంగళవారం చేపట్టిన ఉపాధి పనులను ఎంపిడిఒ రాముడు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు సమయపాలన పాటించి ఉదయం 6 గంటలకు అంతా పని ప్రదేశంలో ఉండాలన్నారు. 11 గంటలలోపు పని పూర్తి చేసుకుని ఇళ్లకు వెళ్లాలన్నారు.

అధినేత చంద్రబాబుతో తేల్చుకుందాం : టిడిపి

అనంతపురం కలెక్టరేట్ : ఐదేళ్ల అధికార పార్టీ అనేక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీని నడిపించిన వైకుంఠం ప్రభకార్ చౌదరికి టిడిపి ఎమ్మెల్యే టికెట్ విషయంపై అధినేత చంద్రబాబు వద్దకే వెళ్లి తేల్చుకుందామని టిడిపి నాయకులు, కార్యకర్తలు అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి నివాసంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి తనతో చర్చించారని, నేడు, రేపో చంద్రబాబు నుంచి పిలుపు రానుందని పేర్కొన్నారు. అయితే కార్యకర్తల అభీష్టం మేరకే ఏ నిర్ణయమైనా తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వంలో తీవ్రమైన కష్టాలు ఎదుర్కొన్నామని అనేక కేసులు నమోదు చేయించుకుని, కోర్టుల చుట్టూ పోలీస్‌స్టేషన్లచుట్టూ తిరిగామన్నారు. అధిష్టానం పునరాలోచించకపోతే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ప్రభాకర్ చౌదరి పోటీలో ఉంటాడని, చందాలు వేసుకుని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, దేవళ్ల మురళి, మారుతి కుమార్ గౌడ్,డిష్ నాగరాజు, సరిపోటి రమణ, దాసరి శ్రీధర్, డిస్కో బాబు, నటేష్ చౌదరి, నారాయణస్వామి యాదవ్, రాజారావు, వన్నూరప్ప, స్వప్న, విజయశ్రీరెడ్డి, జానకి, సరళ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ఎంసిసి ఉల్లంఘనలపై చర్యలు

జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎంసిసి ఉల్లంఘనలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. మంగళవారం ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఎన్నికలకు సంబంధించి రకరకాల అనుమతులు, కంట్రోల్ రూమ్, ఇతర ప్రక్రియలు మొదలయ్యాయన్నారు. ఇందులో భాగంగా ఎంసిసి ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పబ్లిక్ ప్రాపర్టీపై 596, ప్రయివేట్ ప్రాపర్టీపై 399 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎంసిసి ఉల్లంఘనలకు సంబంధించి అధికారులపై ఫిర్యాదులు వచ్చిన తర్వాత విచారించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే వాలంటీర్లు, ఎఫ్.పి షాప్ డీలర్లు, ఇతర శాఖలకు సంబంధించిన సిబ్బందిపై చర్యలు తీసుకున్నామన్నారు. అనుమతులకు సంబంధించి రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకూ 112 దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన తర్వాత నిర్దేశిత సమయంలోపు అనుమతులు ఇస్తున్నట్లు వివరించారు. ఆర్ఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో సింగిల్‌విండో డెస్కులు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన అనుమతులు, తదితర వివరాలను వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి-శింగనమల

సచివాలయ ఉద్యోగుల ద్వారా వెంటనే ఇంటింటికీ పించన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రమణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగమే పింఛన్లు, రేషన్ పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించిందన్నారు. ఇందుకు అనుగుణంగా యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతోపాటు పనులు లేని పరిస్థితుల్లో సచివాలయ సిబ్బంది వెంటనే ఇంటింటికీ వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలన్నారు. అలాగే ముఖ్యమైన పండుగలు ఉగాది, రంజాన్, శ్రీరామనవమి ఉండటంతో రేషన్ సరుకులు త్వరగా పంపిణీ చేయాలన్నారు. రాజకీయాల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పథకాలను ఉపయోగించుకోవాలని చూడటం మంచిది కాదన్నారు. అలాగే వలసలు వెళ్లకుండా గ్రామాల్లో విరివిగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు కూలీల ఖాతాలకు జమ చేయాలన్నారు. వేసవి నడికొనడంతో నీరు, టెంటు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటనారాయణ, కుళ్లాయిస్వామి, సుంకన్న, ఎర్రిస్వామి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే

కార్యక్రమంలో మాట్లాడుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య

ఉరవకొండ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బాలింతలకు చేసే పరీక్షలు, ఇవ్వాల్సిన మాత్రలు, పోషకాలు, ఆసుపత్రిలో కాన్పుల ప్రాముఖ్యత, తల్లిపాల ప్రాముఖ్యత, గర్భస్థ కాలంలో తీసుకోవాల్సిన ఆహారం, టిఫా స్కానింగ్, తదితర అంశాలపై ఆశాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండ రామిరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

గెలుపు కోసం సైనికుల్లా పని చేద్దాం

పయ్యావుల కేశవ్

వృద్ధురాలికి నమస్కరిస్తున్న పయ్యావుల కేశవ్

ఉరవకొండ : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండలోని ఇందిరానగర్, రామ్‌నగర్, అచ్యుతనగర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మీబిడ్డగా ఆశీర్వదించండి..

ఎం.వీరాంజనేయులు

మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్

నార్పల : 'నిరుపేద కుటుంబం నుంచి వచ్చా.. మీ బిడ్డగా భావించి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించండి' అంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని చామలూరు, నిలువురాయి, కర్ణపుడికి, కురగానిపల్లి, కేశేపల్లి గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, మొరుసు రమణారెడ్డి, సంజీవరెడ్డి, గూడపురెడ్డి భాస్కర్‌రెడ్డి, దిద్దికుంట కేశవరెడ్డి, ఎంపిటిసి కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య ఎన్నికల ప్రచారం

ఓటర్లను అభ్యర్థిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కళ్యాణదుర్గం : నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తలారి రంగయ్య మంగళవారం శెట్టూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఉమామహేశ్వరనాయుడు, దొడగట్టి నారాయణ, బోయ తిప్పేస్వామి, దొనస్వామి, గొల్ల సూరి, జడ్పిటిసి మంజునాథ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ప్రతి ఇంటికీ సంక్షేమం చేరాలంటే జగన్ మరోసారి సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : అమిలినేని

వైసిపి నాయకులను టిడిపిలో ఆహ్వానిస్తున్న సురేంద్రబాబు

కళ్యాణదుర్గం : టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కుర్లపల్లి, ముద్దినేనిపల్లిలోని 4వ వార్డు, 11వ వార్డులకు చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పక్షంరోజులుగా నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో తిరుగుతూ ప్రజల కష్టాలను తెలుసుకుంటున్నానన్నారు. తనను ఆశీర్వదించి ఆదరిస్తే అన్నివిధాల అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, కరణం రామ్మోహన్‌చౌదరి, లక్ష్మీనారాయణ, పాపంపల్లి రామాంజనేయులు, వైపి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లంటే బాబుకు అసూయ

మహిళతో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

అనంతపురం : టిడిపి అధినేత చంద్రబాబుకు ముందు నుంచి వాలంటీర్లు అంటే అసూయ అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం నగరంలోని 34వ డివిజన్‌లో 'ఇంటింటికీ వైసిపీ' కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గతంలో ఇళ్లలో పురుషులు లేనప్పుడు వాలంటీర్లు ఇళ్లకు వెళ్లి తలుపులు కొడుతున్నారంటూ విష ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ అందజేయకుండా అడ్డుకున్నాడన్నారు. వెంటనే చంద్రబాబు పింఛన్‌దారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

'సంక్షేమం' కావాలంటే జగన్ మళ్లీ రావాలి

మహిళకు కరపత్రం అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

పెద్దపప్పూరు : ప్రతి ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మరోసారి సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు సాయి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొందలదిన్నె గ్రామంలో మండలాధ్యక్షులు రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవిప్రసాద్‌రెడ్డి, హేమ సుందర్‌రెడ్డి, రామ్మూర్తిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జనార్దన్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, శివారెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం : కాపు

రాయదుర్గం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని మాజీ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కాపు రామచంద్రారెడ్డి బిజెపిలో చేరిన సందర్భంగా మంగళవారం రాయదుర్గంలో సన్మాన సభ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో శత్రువులు ఉండరన్నారు. కేవలం ప్రత్యర్థులు మాత్రమే ఉంటారన్నారు. గతంలో కాలవ శ్రీనివాసులు, మెట్టు గోవిందరెడ్డి కూడా తనకు రాజకీయ ప్రత్యర్థులు అన్నారు. ప్రస్తుతం దేశం, రాష్ట్రం ఉన్న పరిస్థితులలో డబుల్ ఇంజిన్ సర్కార్ కావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే 15 ఇళ్లలో చేయాల్సిన అప్పులను సిఎం జగన్ ఇప్పటికే చేశారన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రం బతికి బట్ట కట్టాలంటే కేంద్ర సాయం చాలా అవసరమన్నారు. కావున ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నార్పల

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాముడు

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపిడిఒ రాముడు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నడిమిదొడ్డి సచివాలయ ఆవరణలో ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిది అన్నారు. కార్పొరేటు వైద్యానికి దీటుగా మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శైలజారాణి, నార్పల ప్రాథమిక వైద్యశాల డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, సాదియా, సిహెచ్‌ఒ బాలాజీ, సూపర్‌వైజర్ అక్కులప్ప, మునిరెడ్డి, కార్యదర్శి లక్ష్మీదేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంజిత్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

పుట్లూరు : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరంజనేయులు బుధవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైసిపి నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కందిగోపుల నుంచి ప్రచారాన్ని ప్రారంభించి చింతకుంట, చాలవేముల, రంగరాజుకుంట, కుమ్మనమల, తురకవానిపల్లి, కొండగారికుంట, రంగినేపల్లి గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్

బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల

మహిళలతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ విమర్శించారు. మంగళవారం మండలంలోని చిన్నమట్లగొంది, పెద్దమట్లగొంది, నాయనవారిపల్లి, ఆనందరావుపేట గ్రామాల్లో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనయుడు, ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున శ్రావణికి హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ముఖ్యంగా కేంద్రం మెడలు వంచుతామన్న ప్రగల్బాలు పలికి కేంద్ర ముందు మోకరిల్లారని విమర్శించారు. జగన్ నియంత్రత్వ పాలనలో ఏ వర్గానికీ న్యాయం చేకూరలేదన్నారు. ఈ సమయంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబు సిఎం కావాల్సిన అవసరం చాలా అవసరమన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికీ రూ.15వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏటా రూ.20వేలు ఆర్థికసాయం, 20 లక్షల ఉద్యోగావకాశాలు రూ.3వేల నిరుద్యోగ భృతి, బీసీలకు రక్షణ చట్టంతోపాటు పింఛన్లను రూ.4వేలకు పెంచనున్నట్లు తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేగల కృష్ణమూర్తి, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, అట్టే రామాంజనేయులు, శ్రీనివాసులు, చిన్న చౌడప్ప, మారుతీనాయుడు, గుత్తా ఆదినారాయణ, అబ్దుల్ జిలాన్ సాబ్, శాలిని, అమృత, చితంబరిదొర, గుర్రం లక్ష్మీనారాయణ, నాగేంద్ర, మాసుల చంద్రమోహన్, వెంకటేశు, వెంకటనారాయణ, పెద్ద నాగముని, గాండ్ల రమేష్, రాజు, కొయ్యగూర పెద్దన్న, అనిల్, నాగేంద్ర, సురేంద్రయాదవ్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలొస్తేనే 'కేశవ్'కు సమస్యలు గుర్తుకొస్తాయి..

వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ



మహిళకు కరపత్రం అందజేస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే టిడిపి నేత పయ్యావుల కేశవ్‌కు ప్రజా సమస్యలు గుర్తుకొస్తాయని, మిగతా సమయాల్లో అందుబాటులో లేకుండా పోతాడని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు కనిపించని పయ్యావుల కేశవ్..ఇప్పుడు వచ్చి ఎక్కడా లేని ప్రజా సమస్యలు గుర్తుకొచ్చాయన్నారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి అధికారంలో ఉందని, అంతకుముందు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీ విప్‌గా, ఇప్పుడు ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మన్‌గా ఉండి ఏం చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఒక్క తాగునీటి ప్రాజెక్టు అయిన తెప్పించావా..? అని నిలదీశారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు తాను ప్రభుత్వంతో మాట్లాడి రూ.50 కోట్లతో ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు తాగునీటి పైపులైన్ మంజూరు చేయించానన్నారు. అయితే ఆ పనులను పయ్యావుల కేశవ్ అడ్డుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో రూ.3వేల కోట్ల సంక్షేమ పథకాలు, రూ.800 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాగా నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డుపెట్టుకుని పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం బాధాకరమన్నారు. ప్రజలు మోసగాడి మాటలు, చేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఉప సర్పంచి వన్నప్ప, మాజీ ఎంపిపి చంద్రమ్మ, నాయకులు వేమన్న, చిన్న భీమా, జయరాములు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి మరో అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ కోరారు. మంగళవారం మండలంలోని ఆమిద్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి శ్రీనాథ్‌రెడ్డి, జడ్పిటిసి పార్వతమ్మ, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, నేతలు తేజోనాథ్, రాజేష్, సర్పంచి శ్రీరాములు, ఉప సర్పంచి వెంకటరెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, అగ్రి అడ్వైజరి బోర్డు ఛైర్మన్ వెంకటేష్, పెన్నఅహోబిలం ఆలయ మాజీ ఛైర్మన్ అశోక్ కుమార్, నాయకులు ఉదయ్‌రెడ్డి, ఉండబండ ఎర్రిస్వామి, బండమీద ఎర్రిస్వామి, మల్లప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని మరోసారి ఆదరించండి

మెట్టు గోవిందరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

విశ్వనాథరెడ్డికి కేక్ తినిపిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

ప్రజల వద్దకే సంక్షేమ పతకాలు అందిస్తున్న మంచి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో వైసిపి నాయకులు వంశీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉపేంద్రరెడ్డి, అరవ శివప్ప, పోరాళ్ల శిల్ప, శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, గోవిందరాజులు, శివ, దేవరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ, బషీర్, మంజునాథ్, షబ్బీర్, శ్రీలక్ష్మి, శారద, రవి, అజయ్, నిజాం, గంగాధర్, సత్తి, రాము, జానకిరామ్, ప్రతాప్, నజీర్, రామాంజినేయులు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్టు విశ్వనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక మెట్టు గోవిందరెడ్డి కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విశ్వనాథ్‌రెడ్డి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. రాజకీయంగా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు.

సమన్యాయం చేయకపోతే బుద్ధి చెబుతాం

ఎస్సీ, ఎస్టీ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

ప్రజాశక్తి-ఉరవకొండ

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

రాజకీయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పరిపాలనలో సమాన వాటా కల్పించకపోతే తగిన బుద్ధి చెబుతామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి హెచ్చరించారు. మంగళవారం ఉరవకొండ ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సామాజిక వర్గాలకే పెద్దపీట వేశాయన్నారు. అధిక శాతం జనాభా కలిగిన బహుజనులకు మోసం చేశారన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జిల్లాలో అధికార పార్టీ ఏకంగా తమ సామాజిక వర్గానికి 10 ఎమ్మెల్యే టికెట్లు, టిడిపి 9 సీట్లు ప్రకటించిదన్నారు. ఎస్సీలకు రెండు స్థానాలు రిజర్వేషన్ కావడంతో వదిలేశారన్నారు. అధిక శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్టీలు మైనార్టీలను రాజకీయంగా ఎదగకుండా సమాధి చేశారన్నారు. ఇప్పటికైనా మార్పు రాకపోతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎర్రిస్వామి, దొన తిమ్మప్ప, సూర్యనారాయణ, మీనుగు రమేష్, యల్లప్ప, మారెన్న, షేక్షానపల్లి రమేష్, రామకృష్ణ, గోపాల్, తప్పెట ఓబులేసు, రమేష్, నాగరాజు, ప్రతాప్, వేదాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వాలి : టిడిపి

పామిడిలో ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పిస్తున్న టిడిపి నాయకులు

పామిడి : సచివాలయ సిబ్బందిని ఇళ్లకు వెళ్లి వివిధ రకాల పింఛన్లను అందజేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలో భాగంగా ఆందోళన చెందుతున్న పింఛనుదారులకు త్వరితగతిన పింఛన్లు పంపిణీ చేసి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మ మోహన్, సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు, అప్పన్న గారి కుమార్, పెద్ద రంగనాయకులు, కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : సామాజిక భద్రతా పింఛన్లను ప్రభుత్వం తక్షణమే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఎంపిడిఒ శ్రీనివాసులు, మున్సిపల్ మేనేజర్ మురళీధర్‌ను టిడిపి నాయకులు మంగళవారం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శ్రీనివాస్‌చౌదరి, నాయకులు పి.రవితేజ, చిన్నరెడ్డి యాదవ్, పి.కృష్ణయ్య, ఎ.పులికొండ, ఎస్‌ఎం.బాషా, కరిడికొండ ప్రభాకర్, పి.ప్రభాకర్, పి.సుధాకర్, జక్కలచెరువు గోవిందు, ప్రతాప్, వెంకటస్వామి, తిమ్మప్ప, శ్రీనివాసులు, తిరుపాల్‌నాయక్, జంగాల సుంకన్న, శ్రీరాములు, బి.సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలో ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పిస్తున్న టిడిపి నాయకులు

ఉరవకొండ : సచివాలయాల వద్ద కాకుండా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పింఛన్లను పంపిణీ చేయాలని టిడిపి, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఉరవకొండ ఎంపిడిఒ అమృతరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్ భాస్కర్, దేవినేని పురుషోత్తం, తిమ్మప్ప, రామాంజనేయులు, గోవిందు, సుంకరత్నమ్మ, రామకృష్ణ, బోస్, వెంకటేశులు, రాజగోపాల్, సుధాకర్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం పట్టివేత

పట్టుబడిన మద్యం వివరాలను వెల్లడిస్తున్న ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు

రాయదుర్గం : రాయదుర్గం పట్టణ పొలిమేరలో గొల్లపల్లి రోడ్డు రైల్వే గేటు వద్ద మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు మోటార్ సైకిల్‌పై మద్యం ప్యాకెట్లు తీసుకొస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీసు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. 9 అట్టపెట్టెల్లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 864 మద్యం టెట్రా ప్యాకెట్లు అక్రమంగా రాష్ట్రంలోకి తీసుకొస్తున్నట్లు వెల్లడైందన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి మోటార్ బైక్‌తోపాటు మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

నేడు బండారు శ్రావణిశ్రీ పర్యటన

పుట్లూరు : మండలంలోని నారాయణపల్లి, సి.వెంగన్నపల్లి, గోపురాజుపల్లి, బాలపురం చింతరపల్లిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ బుధవారం పర్యటించనున్నట్లు మండల నాయకులు బాలరంగయ్య, చవ్వా కులశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల టిడిపి, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొనాలని కోరారు.

రంజాన్ తోఫా పంపిణీ

అనంతపురం : నగరంలోని గఫూర్ కాలనీలో ఉన్న డాక్టర్ అబ్దుల్‌రజాక్ గఫూర్ స్వగృహంలో పేద ముస్లిములకు మంగళవారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ వసీం సలీం, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్ బాషా, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ రిజ్వాన్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకుని డాక్టర్ అబ్దుల్ రజాక్ ప్రతి సంవత్సరం పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్షద్ అయూబ్, డాక్టర్ మహమ్మద్ ఆలీ మూస రజా, సద్దాం హుస్సేన్, జిలాన్, షబ్బీర్, ఫుట్వేర్ బాషా, ఆసుపత్రి మేనేజర్ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ఏదీ జగనన్న : టిఎన్‌టియుసి

అనంతపురం : 'మోడీ బియ్యం వచ్చాయి కానీ, జగనన్న పింఛన్ ఏదీ జగనన్నా..' అంటూ టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు నిలదీశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం నుంచి బియ్యం వచ్చినా.. జగనన్న పింఛన్లు మాత్రం రావడం లేదన్నారు. ఎందుకంటే జగన్ దిగిపోయాక ఖజానా పూర్తిగా ఖాళీ అయిందన్నారు. దీంతోనే పింఛన్ సొమ్ము ఇవ్వలేకపోయారన్నారు. ఈ విషయం చెప్పకుండా వాలంటీర్లు లేకపోవడం వల్లే పింఛన్లు పంపిణీ చేయలేకపోతున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకుని పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తిరగబడటం ఖాయమన్నారు.

'సాయివిజ్ఞాన్'లో గ్రాడ్యుయేషన్ డే

అనంతపురం : నగరంలోని 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, కరుణాకర్‌బాబు, ప్రిన్సిపల్ లావణ్యారామ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా వివరించారు. అంతకుముందు విద్యార్థులు ఆటపాటలతో అందరినీ అలరించారు. తర్వాత తల్లిదండ్రులు, గురువులకు పాదాభివందనం చేసుకుని ఆశీస్సులు పొందారు.

నారాయణ పాఠశాల వార్షికోత్సవం

అనంతపురం : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న నారాయణ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం మంగళవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఎజిఎం రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపి కో ఆర్డినేటర్ ప్రేమ్‌సాగర్‌రెడ్డి, రీజనల్ ఇన్‌ఛార్జి సుధాకర్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు హరితారెడ్డి, రెహనా సుల్తానా, ప్రిన్సిపల్ రాధానాయుడు, ఆస్మా, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

అనంతపురం : అనంతపురం 3వ రోడ్డులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న పేద బ్రాహ్మణులు మధుసూదన్‌రావు మంగళవారం సాయిట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను వితరణ చేశారు. మధుసూదన్‌రావు స్థానిక షిరిడీ సాయి మందిరంలో ప్రసాదం తయారు చేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇందులో భాగంగానే ప్రసాదం తయారు చేస్తుండగా వేడి పదారం కాలిపై పడి గాయాలపాలయ్యాడు. దీంతో జీవనాధారం కష్టంగా మారి ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకున్న సాయిట్రస్టు అధ్యక్షులు విజయ సాయికుమార్ రూ.25వేల విలువజేసే నిత్యావసర వస్తువులతో పాటు రూ.5వేలు అందజేశారు. ఈ సహాయానికి రామకృష్ణ, కరణం కళ్యాణ్, అంబటి అఖిల్, బాలాజీ శర్మ, యూటూబర్ ప్రవీణ్ సాయమందించారన్నారు.

వైసిపి ఆత్మీయ పలకరింపు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వైసిపి నాయకులు మంగళవారం ఆత్మీయంగా పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి యువనేత సిబి.మంజునాథరెడ్డి, సీనియర్ నాయకుడు బి.శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా ఎం.శంకర్ నారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాతంగి అంజల, ఎస్.ఫారూఖ్, వరద, శివ, రమణ, నజీర్, నరేష్, నాయకులు సివి.రంగారెడ్డి, హమాలీ రామంజి, ఎం.రంగస్వామి, బి.రమేష్‌రెడ్డి, గురు ప్రసాద్, మల్లయ్య యాదవ్, జీపు రమణ తదితరులు పాల్గొన్నారు.

వ్యయ పర్యవేక్షణ పటిష్టంగా చేపట్టాలి : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : సాధారణ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ (ఎక్స్పెండిచర్ మానిటరింగ్)ను పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలకు సంబంధించి వ్యయ పర్యవేక్షణ (ఎక్స్పెండిచర్ మానిటరింగ్)పై సంబంధిత అధికారులతో మంగళవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ అత్యంత కీలకమైనదన్నారు. ఈ ప్రక్రియపై జాగ్రత్తగా పర్యవేక్షణ చేయాలన్నారు. డిఇఒ, ఆర్వోలు అభ్యర్థులకు ఎలాంటి అనుమతులు ఇస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు (ఏఈఓలు) తెలుసుకోవాలన్నారు. వ్యయ పరిశీలనకు సంబంధించి ఏవైనా ఎంసిసి ఉల్లంఘనలు ఉంటే సంబంధిత ఆర్ఒ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల రోజువారీ ఎన్నికల ఖర్చును వారి ఖాతాల్లో సరిగ్గా నమోదు చేస్తున్నారా అనేది పరిశీలించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో నామినేషన్ వేసే ముందు ప్రత్యేకంగా బ్యాంక్ అకౌంట్‌లను ప్రారంభించాలన్నారు. అభ్యర్థులు డోర్ టు డోర్ క్యాంపెయిన్‌కు కూడా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకష్ణారెడ్డి, డిసిఒ అరుణకుమారి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ అధికారి వెంకటేశ్వర్లు, డిసిఒ కార్యాలయం డిఇఒ ఇంద్రాదేవి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ క్యాన్లు వితరణ

గుత్తి : పట్టణంలోని మాల్టస్ స్మిత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థి ఎం.రాధాకృష్ణ మంగళవారం ఉచితంగా మినరల్ వాటర్ క్యాన్లను వితరణ చేశారు. సామాజిక బాధ్యతగా రాధాకృష్ణ వాటర్ క్యాన్లను వితరణ చేయడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ రసెల్ కిరణ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థి వై.విజయశేఖర్, ఉపాధ్యాయులు ఎం.గ్రేస్ రేబ్కా, పిఇటి పుష్పరాజ్, పవన్, కమిలిని, రామాంజనేయులు, మైకేల్, సిబ్బంది అనిల్, గోపి, నజీర్, షర్మిల, భాను, తదితరులు పాల్గొన్నారు.